ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి రూరల్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం, డిసెంబర్ 9, 2025 పేజీలు: 8




# ఓట్ల కోసం నోట్లు, మద్యం ముచ్చట్లు..

- ఓటర్ల మదిలో మంత్రం అలవాటు చేసిన నేతలు..?
- అలవాటు పడుతుంది ఓటర..?కారకులెవరు..?
- పల్లెల్లో ఓట్ల కోసం జోరుగా ముచ్చట్లు

రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)

రామక్క ఏం చేస్తున్నావే...! మీ ఇంటికి గా గుర్తు వాళ్ళు, ఒక రోజు గి గుర్తు వొళ్ళు, ఇంకో రోజుకు మరొక్క రోజు మరొక్క రోజు,అక్క ఎంత ఇచ్చింద్రు జర చెప్పరాదే... ఏమైంది సీతక్క గాళ్ళ అయ్యో మా మరిది తిరుగుతుండు... మా ఇంట్లో నేను మా ఆయన మా అత్త ఒంటిమి... పోటీ చేస్తున్న అందరూ అన్ని చెప్పిరు రమక్క కానీ ఆ ముచ్చట్లు చెప్పలేను అక్క. మీకేమైనా చెప్పి పోయారా జర చెప్పవే మా మరిదికి అడుగుతా... గత ఎన్నికల్లో ఓటుకు 500 చొప్పున 3 నోట్లు ఇచ్చిపోయిండు ఎన్నికల లో ఈసారి ఏమైనా ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నామే రామక్క గాళ్ళ మీద మన్ను పోయా... ఉన్నాయి లేని అన్ని చెబుతున్నారే కానీ అసలు ముచ్చట్లు చెప్పడం లేదే రామాక్క అని ఓ కుటుంబం చెప్పుకుంటున్నారు. ఉదయం ఓ గుర్తోడు తోడు వచ్చే.... మధ్యాహ్నం మరో గుర్తుతోడు వచ్చే... రాధికి మా ఇంటికి మరో గుర్తు వారు వచ్చే.. పల్లెల్లో ఇదే తరహాలో ముచ్చట్లు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు సమీపించిన వేళ నోట్ల కట్టల ప్రభావం పెరిగే అవకాశం ఉందా అని పలువురు చర్చ మొదలైంది కానీ దీనికి భిన్నంగా నాయకులు ఓట్లకు నోట్లు చొప్పున ఇస్తుంటే మాత్రం ప్రజలు నేరుగా తిరస్కరిస్తున్నారని తెలుస్తుంది. వాళ్ళిద్దరూ ముచ్చట్లు పెడుతుండగా అటు నుండి లక్ష్మయ్య ఎదురుపడ్డాడు

2 లో



## ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- శిక్షణా తరగతుల్లో పలు అంశాలపై సూచనలు సలహాలు చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.



2 లో

## తగ్గేదేలే

-పల్లెల్లో వేడెక్కిన రాజకీయం
-తారస్థాయికి చేరిన ప్రచారం
-ఒకరికి మించి మరొకరు
-ఖర్చుకు వెనుకడుగు వేసేదేలే
-సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం



వివరాలు మెయిన్‌లో

## ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులను

# సమర్ధవంతంగా నిర్వహించాలి

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని రైతువేదిక లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ, మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక రెండవ సాధారణ ఎన్నికలు %-% 2025 నిమిత్తం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం సందర్శించారు.శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో, న్యాయం, పారదర్శకత, శాంతి భద్రత లతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ప్రిసైడింగ్ అధికారులు మొత్తం పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, ఎటువంటి లోపాలకు తావివ్వకుండా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని,ఓటర్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్వహణ, శాంతి భద్రత చర్యలు సమర్ధవంతంగా అమలు అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అధికారి ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్ ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన చేసుకొని పోలింగ్ విధులకు సంబంధించి అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.పోలింగ్ సమయంలో ఏవైనా అడ్డంకులు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పోలింగ్ రోజున అనుసరించడం చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు.పోలింగ్ ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదం జరగకుండా, సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11 న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అనంతరం ఓట్ల లెక్కింపు కూడా జరుగనుందని అన్నారు.పోలింగ్ కు ఒకరోజు ముందు 10 వ తేదీ ఉదయమే డిస్ట్రిబ్యుషన్ సెంటర్లకు చేరుకుని, తమకు కేటాయించిన కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ ను తీసుకువెళ్ళాలని అన్నారు. చెక్ లిస్టు కు అనుగుణంగా



బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకున్న అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లు చేసుకోవాలనీ తెలిపారు .
ఓటింగ్ విషయంలో గోప్యత పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలన్నారు.
ఎన్నికల విధులలో పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓ లకు సూచించారు. పోలింగ్ శాతం, ఓట్ల లెక్కింపు వివరాల ప్రకటనలో అప్రమత్తంగా ఉంటూ పక్కాగా నిర్ధారణ చేసుకున్న తరువాతనే ఓటింగ్ శాతాన్ని, కౌంటింగ్ వివరాలను వెల్లడించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు.
జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
శిక్షణ తరగతుల్లో డిఎల్ పి ఓ శ్రీనివాస్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎంఇఓ, శిక్షణా నిర్వాహకులు నర్సింహులు, జ్యోతి, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై పీవోలకు శిక్షణ కార్యక్రమం



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్08(ప్రజాజ్యోతి)**
స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్యసంఘ భవనంలో నేడు పీవోలకు శిక్షణాతరగతులు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు . పోలింగ్ ప్రక్రియలో అనుసరించాల్సిన నిబంధనలు, చేపట్టాల్సిన బాధ్యతలు,పోలింగ్‌బూత్‌ల నిర్వహణ తదితర అంశాల్లో పీవోలకు టీఓటిలచే శిక్షణ ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## వాహనాల విస్తృత తనిఖీ

**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం రవాణా, అక్రమ నగదు సరఫరా అరికట్టేందుకు పోలీసులు, ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌లు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా వాహనాలు విస్తృత తనిఖీలు చేపట్టారు మండలం లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.కీలక కూడళ్లలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించే వాహనాలను, సరైన పత్రాలు లేని వాహనాలను నిలిపివేసి వివరాలు సేకరిస్తున్నారు.
ఈ తనిఖీలు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.




# పల్లెల్లో ఓట్ల కోసం నోట్లు, మద్యం ముచ్చట్లు...?

ఏం ముచ్చట్లు పెడుతున్నారు. ఇద్దరు యరాండ్లు అని గెలికిండు లక్ష్మయ్య.. ఏం లేదు పిలగా గా గుర్తు వాళ్ళు, గి గుర్తు వచ్చి ముచ్చట్లు గుసగుస పెట్టుకుంటున్నాం ఇదిగో వదిన రేపో మాపో గట్టి గుర్తు మనిషి వస్తారు. వస్తారుగా ఓటుకు ఇంత ఇప్పిస్తా పక్క నా గుర్తు కే గుద్దలే మరి ఏంది లక్ష్మయ్య నమ్ముతా లేవా ఏంటి...? నువ్వు ఏది చెబితే అది చేస్తామోయ్ లక్ష్మయ్య..? అంటూ స్థానిక ఎన్నికలలో ఇదే తరహా ముచ్చట్లు వినిపిస్తున్నాయి. ఎన్నికలు కొలహాలు కొనసాగుతుంది ఎన్నికలు అంటే ఓటుకు నోటు పెద్ద ఎత్తున ఉంటుందని చర్చ తెరపైకి వచ్చింది అందుకు కారణం గత అసెంబ్లీ ఎన్నికల నాడు జరిగిన సందడే అవును గత ఏడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నోట్ల ప్రభావం ఫిక్స్ కి చేరిందని దేశంలో క్లాసి ఎన్నికలుగా రికార్డ్ నేల కోల్పోవచ్చాయని చర్చ జరిగిన సంగతి తెలిసింది. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న వేళ గ్రామాలలో ఆసక్తికర పరిమాణం తెరపైకి వస్తున్నట్లు సమాచారం.. స్థానిక ఎన్నికల్లో ఓటుకు 500, 1000 ఇస్తారేమో అని స్థానిక మధ్యతరహా ఓటర్లు గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా చర్చలు



మొదలైనట్లు తెలుస్తోంది. ఈ సమయంలో ఓటర్ నుంచి ఊహించని రియాక్షన్ వస్తుందని అంటున్నారు. ఇందులో భాగంగా ఎన్నికలు వచ్చే అంటే ఓటుకు కనీసం 500, 1000 రూపాయలు అయిన వస్తాయని భావించులో లేక అలవాటు కూడా తెలియదు కానీ 500 చొప్పున ఇస్తుంటే మాత్రం ప్రజలు నేరుగా తిరస్కరిస్తున్నారని అంటున్నారు...! ఈ ఈ పరిస్థితికి కారణం అలవాటు నేతల అలవాటు.పాడిన ఓటరా అని ప్రశ్నిస్తున్నారు మేధావి వరకు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## సర్పంచ్ అభ్యర్థి గొండ్ల శ్రీనివాస్

**బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**

బీర్కూరు మండలంలోని బరంగి ఏడిగి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల హోరు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. ఈ గ్రామానికి ఓ ప్రత్యేకత ఏంటంటేఇక్కడి ఓటర్ల మనసు అంచనా వేయడం సులభం కాదు. ఒకే పార్టీకి చెందిన రెండు వర్గాలు బరిలో నిలవడంతో గ్రామ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

ఇలాంటి పరిస్థితుల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి మద్దతుతో ముందుకు వస్తున్న సర్పంచ్ అభ్యర్థి గొండ్ల శ్రీనివాస్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. తనదైన శైలిలో ప్రజలను కలుసుకుంటూ, “ఒక్క అవకాశం ఇవ్వండి%ా% అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా” అని గ్రామస్థులకు హామీ ఇస్తున్నారు.

ప్రజల కోసం, గ్రామం అభివృద్ధి కోసం కష్టపడేందుకు సిద్ధమని, వచ్చే 10 సంవత్సరాలు ప్రజాసేవకే అంకితం చేస్తానని శ్రీనివాస్ చెబుతున్నారు. ప్రతి ఇంటి సమస్య, ప్రతి కుటుంబం అవసరం తనకు తెలుసని, ఎవరికి అయినా అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన ధ్యేయమని చెప్పారు.

గ్రామం ఎదుర్కొంటున్న నీటి సమస్య, విద్యుత్ సమస్య, పారిశుద్ధ్యం, రహదారులు, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని ప్రజలకు భరోసా ఇస్తున్నారు.

పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వాదం, గ్రామ ప్రజల మద్దతు ఇద్దరూ తన పక్షాన ఉండడంతో గొండ్ల శ్రీనివాస్ బరిలో నిలవడం అపోజిషన్ వర్గాల్లో స్పష్టమైన టెన్షన్‌ను పెంచిందని గ్రామస్థులు తెలిపారు.



# గెలుపు కోసం కాదు.. మార్పు కోసం!

## సర్పంచ్ అభ్యర్థి కాసం శ్రీరామ్ మ్యానిఫెస్టో విడుదల

**రాజంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)**

రాజంపేట గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సర్పంచ్ అభ్యర్థి కాసం శ్రీరామ్ తన మ్యానిఫెస్టోను ప్రకటించారు. "ఆత్మనిర్భర్ రాజంపేట గ్రామం" పేరుతో విడుదల చేసిన ప్రణాళికలో గ్రామాన్ని ప్రతి రంగంలో ముందంజలో నిలపడం లక్ష్యమని ఆయన తెలిపారు. శ్రీరామ్ ప్రకటించిన ముఖ్య పథకాలు ఇలా ఉన్నాయి: గ్రామంలోని దేవాలయాలు, పురాతన కట్టడాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు. ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తులు, ఆధునిక స్థాయి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు. విద్యార్థుల కోసం పుస్తకాలతో నిండిన ఆధునిక గ్రంథాలయం నిర్మాణం. యువత క్రీడల్లో రాణించేందుకు శాశ్వత క్రీడా ప్రాంగణం ఏర్పాటు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం ఉచిత ట్యూషన్. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణ. పోటీ పరీక్షల కోసం యువతకు కావాల్సిన అన్ని రకాల పుస్తకాలు అందుబాటు. కూరగాయల విక్రయానికి శాశ్వత మార్కెట్ ఏర్పాటు. మహిళల కోసం అంగన్వాడి భవన నిర్మాణానికి సహకారం. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ. ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేసి నీటి కొరతకు శాశ్వత పరిష్కారం. గ్రామంలోని అన్ని వీధుల్లో కరెంట్ స్థంభాలు, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు. సిమెంట్ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రతి వీధిని అభివృద్ధి మార్గంలోకి తేవడం. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి%ొ% గ్రామాన్ని పూర్తిగా శు భ్రంగా ఉంచే చర్యలు. అర్హులైన వృద్ధులు, మహిళలకు పెన్షన్ అందేలా కృషి. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించటం ద్వారా ఆరోగ్యం%- %భూగర్భ జలాల సంరక్షణ. ముఖ్య చౌరస్తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామ రక్షణను బలోపేతం. ప్రభుత్వ భూములపై అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఈ పథకాలు అమలు చేయాలని సంకల్పించినట్లు కాసం శ్రీరామ్ తెలిపారు. మీ అమూల్యమైన ఓటు బంతి గుర్తుకు వేసి తమను గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రాజంపేటలో జబర్దస్త్ టీం ప్రచారంలో సందడి




## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆముద నాగరాజుకు మద్దతుగా పర్యటన

**రాజంపేట డిసెంబర్ (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి జబర్దస్త్ టీం హాజరై సందడి చేశారు. హైదరాబాద్ నుండి వచ్చిన ఫని, గడ్డం నవీన్, వినోదిని, కే పాల్ గ్రామంలో వీధి వీధిగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసిన సర్పంచ్ అభ్యర్థి ఆముద నాగరాజుకు మద్దతు తెలియజేశారు. జబర్దస్త్ టీం మాట్లాడుతూ ౧




గత పది సంవత్సరాలుగా సైనికుడిగా గ్రామ సేవలో ఉన్న ఆముద నాగరాజు ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన ప్రకటించిన మేనిఫెస్టో గ్రామాభివృద్ధిని కాంక్షించే ప్రతి కుటుంబానికి ఆకట్టుకునేదిగా ఉందని టీం సభ్యులు అభిప్రాయపడ్డారు. ఆముద నాగరాజు విజయం సాధిస్తే గ్రామానికి మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేరువ అవుతాయని, ముఖ్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ౧ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న పథకాలు గ్రామానికి చేరాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. జబర్దస్త్ టీం ప్రచారం చూసి గ్రామ ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. గ్రామంలో ఈ సందడి ప్రచారానికి మరింత ఊతం ఇచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు అవగాహన

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్08(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమావళి ప్రకారం నిర్దేశించిన నియమాలను పాటిస్తూ సర్పంచ్ అభ్యర్థులు రోజువారీ ఖర్చులను అభ్యర్థులు తప్పనిసరిగా ఆడిట్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు.అభ్యర్థులు కేటాయించిన ఖర్చులోపే ఖర్చు చేయాలని ఎక్కువ మొత్తంలో డబ్బులను ఖర్చు చేసినట్లయితే వారిపై ఎన్నికల నియమావళి కింద కేసులు నమోదు అవుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో వాహనాలు, మైక్ సెట్ లు వాడే అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని,అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.గ్రామాల్లో గోడ రాతలు, పోస్టర్లు, ప్రభుత్వ కార్యాలయాలపై వేయకూడదని, ప్రైవేట్ భవనాలపై వేసేప్పుడు తప్పనిసరిగా యజమానుల అనుమతి తీసుకొని ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆడిటింగ్ అబ్జర్వర్ సారిక, తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఆర్ఐ మహమ్మద్,ఆయా గ్రామాల సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సకాలంలో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేసిన శ్రీనివాస్ రెడ్డి

### – ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8. (ప్రజాజ్యోతి)**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో కమల (36) రక్తహీనతతో బాధపడుతుండడంతో వారికి కావాల్సిన ఓ పాజిటివ్ రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో పట్టణానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి 59 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానం పట్ల అపోహలను విడనాడి ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని అన్నారు కుటుంబ సభ్యులు కూడా రక్తదానం చేయడానికి వెనుకడుగు వేస్తున్నారని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ లు పాల్గొనడం జరిగింది.

# డిసిసి చీఫ్ ను కలిసిన దావూద్



**బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**

నూతన డీసీసీ చీఫ్ మల్లికార్జున్ ను కలిసిన కాంగ్రెస్ నాయకుడు

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఏలే మల్లికార్జున్ ను సోమవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు యండి. దావూద్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డీసీసీ చీఫ్ మల్లికార్జున్ దావూద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత

**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పెద్దమ్మదుబ్బ 14వ వార్డులో గల ఈర్ల రమేష్ కూతురు గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం వలన ఆ యొక్క బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం గా అ వార్డు మెంబర్ అభ్యర్థి షేక్ హెూలీ, ద్వారా చాద్రబోయిన సుధాకర్ 50 కిలోల బియ్యం రెండువేల రూపాయలు అందజేయడం జరిగింది.



# రాజంపేట అభివృద్ధికే ప్రాధాన్యం

## కొప్పుల నరేష్ విజ్ఞప్తి

**రాజంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)**
రాజంపేట గ్రామ అభివృద్ధే తన ఏకైక ధ్యేయమని సర్పంచ్ అభ్యర్థి కొప్పుల నరేష్ తెలిపారు. గ్రామ సమస్యలను లోతుగా తెలుసుకుని, గత ఐదేళ్లుగా ప్రజల్లో పని చేసిన అనుభవంతో గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సిద్ధమన్నారు. గ్రామంలో ఆడపిల్ల పుట్టిన ప్రతి కుటుంబానికి ?2,000 ఆర్థిక సహాయం, వృద్ధులకు%-%మహిళలకు అర్హత గల ప్రతివారికి పింఛన్, ఆడపిల్ల పెళ్లికి పుస్తె మట్టెలు %�d% 25 కేజీల బియ్యం, ఆకలితో బాధపడే కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందిస్తానని ప్రకటించారు. అంగన్వాడి కేంద్రాలకు కొత్త భవనాల నిర్మాణం, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కొత్త గ్రంథాలయం కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసులు, నిరుద్యోగ యువతకు విద్య సహాయం అందించడానికి పనిచేస్తానన్నారు. రాజంపేటలో నెలకు రెండు సార్లు వార్డు వార్డు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించే వ్యవస్థను తీసుకొస్తానని నరేష్ చెప్పారు. గ్రామంలో నీటి సమస్యలు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. యువత%-%విద్యార్థుల కోసం ఆటస్థలం ఏర్పాటు, దేవాలయ భూములను కాపాడి గ్రామ ఆదాయ వనరులుగా మార్చడం, ప్రభుత్వ భూములపై కబ్జాలను అరికట్టడం, ముఖ్య చౌరస్తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామాన్ని రక్షణ వైపు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. విద్యార్థి దశ నుంచే గ్రామ సమస్యల కోసం పోరాడి, గత ఎన్నికల్లో 14వ వార్డు సభ్యుడిగా గెలిచిన నరేష్, గ్రామ ప్రజల ప్రేమ%-%మద్దతుతో మరింత సేవ చేసే సమయం వచ్చిందన్నారు. తనకు ఒక అవకాశం ఇస్తే రాజంపేట గ్రామాన్ని అభివృద్ధి పరచడం తప్ప ఎలాంటి స్వార్థం లేదని నరేష్ తెలిపారు. గ్రామంలోని మహిళలు, యువత, రైతులు ఆయనకు 'పాన్' గుర్తుకు భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికల రద్దీలో విస్తృత వాహన తనిఖీలు



**రాజంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాజంపేటలో భద్రతా చర్యలు మరింత బలోపేతం అయ్యాయి. రాజంపేట ఎస్సై రాజు, ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ముఖ్య చౌరస్తాలు, బస్టాండ్ పరిసరాలు, రహదారులపై వెళ్లే రెండు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాలు, ప్రయాణికుల సంచులు, అనుమానాస్పద వస్తువులను పోలీసులు జాగ్రత్తగా పరిశీలించారు. ఎన్నికల దృష్ట్యా చట్టవిరుద్ధంగా మద్యం, డబ్బు, బహుమతుల పంపిణీ, అవాంఛనీయ చర్యలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగేందుకు పోలీసులు ప్రతి ఎంట్రీ పాయింట్ వద్ద పహారా పెంచడంతో పాటు, గ్రామంలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు

# సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థుల సమావేశం

**ఖర్చు పరిమితి తప్పనిసరి: అధికారులు స్పష్టీకరణ**

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో కేశర్ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు నేతృత్వ వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల నియమావళి, ఖర్చు పరిమితులపై కీలక సూచనలు చేశారు.అధికారులు మాట్లాడుతూసర్పంచ్ అభ్యర్థులు గరిష్టంగా లక్ష 50, వేలువార్డు మెంబర్ అభ్యర్థులు గరిష్టంగా 30, వేలుమాత్రమే ఖర్చు చేయాలని తెలిపారు. ఈపరిమితులను తప్పనిసరిగాపాటించాలనిహెచ్చరించారు.అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును సంబంధిత బుక్స్‌లో నమోదు చేయాలి, రెండు రోజులకు ఒకసారి అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. ఖర్చులపై పూర్తి వివరాలు, బిల్లులు, రసీదులు 40 రోజుల్లోగా ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఖర్చు పరిమితినిఅతిక్రమించినట్లు ఖచ్చితమైన ఆధారాలు లభిస్తే, సంబంధిత అభ్యర్థులపై చట్టరీత్యా చర్యలు తప్పవని అధికారులు తేల్చిచెప్పారు. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగానిర్వహించేందుకు అందరూసహకరించాలని కోరారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్స్పెండ్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్, సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు, డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



## అధికారులకు ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ



**రాజంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలంలో సోమవారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న 190 మంది ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల సమయంలో అనుసరించవలసిన విధి విధానాలు, పాటించాల్సిన నియమాలు, పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్ల నియామక విధానం, ఓట్ల లెక్కింపు ప్రక్రియ, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన ముఖ్య సూచనలను శిక్షకులు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, జోనల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, శిక్షకులు సంతోష్ కుమార్, జైపాల్ పాల్గొన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన మార్గదర్శకాలను అధికారులు ప్రిసైడింగ్ అధికారులకు అందించారు.

# వారంలో డ్రంకన్ డ్రైవ్ కేసులు 150 జరిమానా 13లక్షల 32వేలు



**పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య వెల్లడి.**

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్ నిజామాబాద్ బోధన్ డివిజన్ అలాగే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్మూర్ నిజామాబాద్






బోధన్ పరిధిలోగల పోలీస్ స్టేషన్ అన్నిటిలో 1-12-2025 నుండి 8-12-2025 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా 150 కేసుల నమోదు చేయడం జరిగింది. కేసు నమోదైన 150 మందిని కోర్టులలో హాజరుపరచగా 13 లక్షల 32 వేలు జరిమానా విధించడం జరిగింది. 21 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య పత్రిక ప్రకటన లో తెలియజేశారు.ప్రజలు మద్యం సేవించివాహనాలు నడపరాదువాహనాదారులు వాహనా నికిసంబంధించినటువంటిపత్రములుసక్రమముగా తమవద్ద ఉంచుకోవాలని అన్నారు.

# పేట్ సంగంలో పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**గాంధారి డిసెంబర్ 08(ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని పేట్ సంగంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి రాజలింగం పరిశీలించారు. పంటల పరిస్థితిని విశ్లేషించిన అధికారి రైతులకు పలు సూచనలు అందజేశారు.రాజలింగం మాట్లాడుతూ, పంటల్లో కనిపిస్తున్న సమస్యలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పంట మరిగే దశలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. అవసరమైన పోషకాల కొరత కనిపించిన చోటు వెంటనే సరిచేసుకోవాలని సూచించారు.ఆరుతడి పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు నీటి నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారి సలహా ఇచ్చారు. పంట దిగుబడి మెరుగుపడేందుకు సరైన పురుగుమందులు, ఎరువులు సమయానుకూలంగా వేసుకోవాలని ఆయన వివరించారు



# హిందూ ధర్మ రక్షణకు వేల ప్రాణాలు అర్పించిన ఏడు జాతులు







## -నాగ్‌పూర్‌లో జయంతి వేడుకలు

**గాంధారి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)**

గురుసాహెబ్ హింద్ ధీ చాదర్ గురు టెక్‌బహదూర్ మహారాజ్ 350వ జయంతి సందర్భంగా, లబనా%-%బంజారా సహా ఏడు జాతులు ఆయనను స్మరించుకుంటూ మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గురు సాహెబ్ జెండా కింద పోరాడిన శిఖ్, శికల్గిరి, లబనా, బంజారా, మొయ్యాల, సింధీ, వాల్మీకి వంటి జాతుల నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు.ఔరంగజేబ్ ఆధ్వర్యంలోని మొఘలాయి సామ్రాజ్యానికి ఎదురు నిలబడి, సనాతన హిందూ ధర్మం రక్షణ కోసం గురు టెక్‌బహదూర్ సమక్షంలో వీరు చేసిన త్యాగాలను వక్తలు గుర్తుచేసుకున్నారు. లోహగఢ్, చిత్రకూట మరియు విజయనగర ప్రాంతాల్లో హిందూ ధర్మాన్ని కాపాడేందుకు లబనా%-%బంజారా యోధులు వేల సంఖ్యలో ప్రాణాలు అర్పించిన చారిత్రక సంగ్రామాలను ఈ సందర్భంగా నేతలు వివరించారు.గురు టెక్‌బహదూర్ వీరమరణం తర్వాత ఆయన దహన సంస్కారాన్ని నిర్వహించిన లక్కీసా బంజారా, మక్కానిషా లబనా చేసిన సేవలను కూడా సభలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అందుకే పితృమాసంలో దశమి రోజును 'గురు సాహెబ్ దశమి'గా లబనా జాతి ప్రతి ఇంటిలో పితృ నైవేద్యంతో పాటుగా జరుపుకుంటారని లబనా రాష్ట్ర అధ్యక్షులు తాన్‌సింగ్ నాయక్ తెలిపారు.ఈ వేడుకలో పలువురు లబనా మహారాజులు, బంజారా నాయకులు, శికల్గిరి ప్రతినిధులు పాల్గొని గురు సాహెబ్ త్యాగస్ఫూర్తిని స్మరించారు.

# గ్రామ ప్రగతి చక్రానికి రథసారథిగా పనిచేస్తా

## సర్పంచ్ అభ్యర్థి బండి ప్రవీణ్ ఎంబీఏ

**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**

మున్నూరు కాపు అభ్యర్థికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అని సర్పంచ్ అభ్యర్థి బండి ప్రవీణ్ తరపున ప్రచారంలో భాగంగా మున్నూరు కాపు రాష్ట్ర ట్రస్టు హైదరాబాద్ మాజీ అధ్యక్షులు గంప చంద్రమోహన్ రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలకు అభ్యర్థి తరపున ప్రచారానికి రావడం జరిగింది. వారు మాట్లాడుతూ రామారెడ్డిగ్రామానికి చెందిన వ్యక్తి సర్పంచ్ అభ్యర్థిగా బండి ప్రవీణ్ కు గ్రామ ప్రజలు ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వగలరని ప్రచారాన్ని నిర్వహించారు. రామారెడ్డి మొదటి సర్పంచిగా, రైతు బిడ్డకు ఒక్కసారి అవకాశం ఇవ్వగలరని ప్రాధేయపడ్డారు.విద్యావంతుడిగా గ్రామ సమస్యల పై అవగాహన ఉన్న నేతగా,అవకాశం ఇస్తే గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపు కొని మీకు సేవ చేసుకునే అవకాశం ఇస్తే రుణపడి ఉంటామని అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గుర్తు లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మునుర్కాపు ట్రస్ట్ మెంబర్స్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, కార్యదర్శులు అంజయ్య, ఉపాధ్యక్షులు తోట భూమయ్య, మండలాధ్యక్షులు కడెం శ్రీకాంత్,



రామారెడ్డి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి కుశల ప్రధాన కార్యదర్శి కుశనోళ్ల రమేష్, సంఘం ప్రతినిధులు లక్కాకుల గంగరాజు చంద్రమౌళి కడెం రాజు, కుల సంఘం పెద్దమనుషులు బండి ప్రవీణ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

## -ఆర్డీవో పార్థసింహారెడ్డి

నాగిరెడ్డిపేట్,డిసెంబర్08(ప్రజాజ్యోతి):

స్థానిక సంస్థల ఎన్నికలను మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి ఎన్నికల అధికారులకు సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెండవ విడత ఎన్నికలలో భాగంగా మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని సుంచించారు.ఎల్లారెడ్డి నియోజక వర్గ పరిధిలో మొత్తం 144 గ్రామపంచాయితీలకు గాను 41 గ్రామపంచాయితీలు ఏకగ్రీవం అయ్యాయని,ఈ గ్రామపంచాయితీల్లో 1185 వార్డు స్థానాలు ఉండగా 692 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని మిగతా వాటికీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.అనంతరం ఎన్నికల సిబ్బంది సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.





# ఆర్టిజన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

## కామారెడ్డి జిల్లా ఆర్టిజన్ జాక్ ఆర్థిక సాయం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 8**

బీబీపేట మండల కేంద్రానికి చెందిన ఎంబరి గౌరయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతని కుమారుడు ఏంబరి రామచంద్రం, విద్యుత్తు ఆర్టిజన్గా ఇసాయిపేటలో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఇట్టి అకాల మరణాన్ని కామారెడ్డి జిల్లా ఆర్టిజన్ జాక్ తీవ్ర సానుభూతిని వ్యక్తపరిచింది తమ జాక్ కుటుంబానికి సానుభూతిపరంగా ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఆర్టిజన్ జాక్ నాయకులు, ఎం. నాంపల్లి, యు. బాల్ నర్స్. ఉప్పు స్వామి, ఎస్ రాజు, వై. పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి పాటుపడతా

## - ఒక్కసారి అవకాశం ఇవ్వండి



**మాచారెడ్డి డిసెంబర్ 8.(ప్రజా జ్యోతి)**

మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి అల్లే షాలిని-బ్రహం సోమవారం గజ్యానాయక్ తండాల్లో ప్రచారం చేస్తూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ చేసినా పలు అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఎ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసింది అని ఎండ గడుతూ బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చెయ్యడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ హాంజినాయక్, ఉప సర్పంచ్ తోకల కిషన్, మాజీ కోప్షన్ అబ్దుల్ ఖాన్, భాస్కర్, ఎజాజ్, అల్లే రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా

## అభ్యర్థి లింగాపురం శంకర్

**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో దూసుకుపోతున్న ఫుట్బాల్ గుర్తు అభ్యర్థి లింగాపురం శంకర్ ను గెలిపించి న నుండి అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకడం జరుగుతుంది. అని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.నీటి సమస్యలు, రోడ్డు సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఒక మేనిఫెస్టోను తయారు చేసుకుని ఉన్నానని గెలిచిన వెంటనే ఆ యొక్క సమస్యలన్నింటికి తీరుస్తాను,గ్రామ అభివృద్ధికి ఎంతైనా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ప్రజలందరూ నమ్మకం ఉంచి కచ్చితంగా మీ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# రాజంపేటలో ప్రచార హోరు

## బీఆర్ఎస్ బలపరిచిన దుబ్బని శ్రీకాంత్‌కు యువత నుంచి భారీ స్పందన

రాజంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. అభ్యర్థులు గ్రామ అభివృద్ధి కోసం తామే శ్రమిస్తామని ప్రజల్లో నమ్మకం కలిగిస్తూ ఇంటింటికీ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బని శ్రీకాంత్ ప్రచార వేగాన్ని మరింత పెంచారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఒక్క అవకాశం ఇవ్వాలని శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. ఆయన అభ్యర్థిత్వానికి యువత భారీగా మద్దతు ప్రకటించగా, మొదటి ప్రాధాన్యత ఓటు 'టూత్ పేస్ట్' గుర్తుకే వేయాలని గ్రామస్తులను కోరుతున్నారు. శ్రీకాంత్ హామీల్లో ప్రధానంగా నూతన గ్రంథాలయం ఏర్పాటు రైతు బజార్ స్థాపన నాలుగు శాశ్వత అంగన్‌వాడి భవనాలు నిర్మాణం గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు కొత్త సైడ్ డ్రైనేజీలు, కాలనీల్లో సిమెంట్ రోడ్లు ఊర చెరువు కట్ట అలుగు పునర్నిర్మాణం వృద్ధులు%-%మహిళలకు పింఛన్ అందుబాటు ప్రతి ఇంటికి ఇంగుడు గుంతలు ఏర్పాటు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కృషి రాజంపేటలో నూతన వ్యాపార సముదాయాలు కొత్త బీసీ కాలనీలో నీటి ఎద్దడి నిర్మూలన వైకుంఠ బాలుర ఉన్నత పాఠశాలలో కొత్త నీటి ట్యాంకు క్రీడా ప్రాంగణం పూర్తి చేయడం గ్రామాభివృద్ధి పథకాలను అమలు చేసి రాజంపేటను ముందుకు తీసుకెళ్తానని శ్రీకాంత్ చేత మేళీ ప్రజలకు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా ప్రజల ఆశీస్సులతో గెలిచి గ్రామానికి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు.




రాజంపేట అభివృద్ధి కోసం 'టూత్ పేస్ట్' గుర్తుకే ఓటు వేసి గెలిపిద్దాం గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిద్దాం అంటూ యువత ముందుండి ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## వేడుకల నిర్వహణలో మహిళలను అభినందించిన జిల్లా కలెక్టర్

### - ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 8. (ప్రజాజ్యోతి)

శిక్షణలో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేత నిర్వహించబడే వివిధ వేడుకలు, కార్యక్రమాల నిర్వహణలో మహిళల ప్రతిభను అభినందిస్తూ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘ (ఎస్ హెచ్ జి) సభ్యులు ఐదు రోజుల ఈవెంట్ మేనేజ్‌మెంట్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. మహిళలకు అవకాశం ఇస్తే ఏ రంగంలోనైనా రాణించగలరని, జిల్లాలో జరిగే వేడుకలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను వీరే చేపట్టేలా అవకాశాలు కల్పించాలని డిఆర్డీఓకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సభ్యులకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, డిపిఎం సాయిలు, ఏపీఎం రాజేందర్, అలాగే మహిళా సభ్యులు జమున, లత, అనంతలక్ష్మి, ప్రమీల, ఇందిరా, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి అనే భయం లేదు- గెలుపు అంటే ఆశ లేదు

**వేలిముద్ర జాల సత్యం**

- **గ్రామ తలరాతను మార్చే దిశగా**
- **గొప్ప సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి**
- **అధికారంతో పని లేకుండానే ప్రజలకు ఆపన్న హస్తం**
- **సొంత నిధులతో ప్రతి నెల 1000/- పెన్షన్ పంపిణీ**
- **బరిలో దిగింది గెలుపు కోసం కాదు గ్రామ అభివృద్ధి కోసం**

భిక్కనూరు, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వేలిముద్ర జాల సత్యం భిక్కనూరు మండలంలోని 18 గ్రామాలలోని సర్పంచ్ అభ్యర్థులకు భిన్నంగా తనదైన శైలిలో ప్రజా మన్ననలు పొందిన సామాన్య వ్యక్తిగా అసామాన్యమైన సేవలను గ్రామానికి అందించాడు. పార్టీలు పదవులతో సంబంధం లేకుండానే గ్రామ ప్రజలలో తనదైన ముద్రను వేసుకొని ఉంగరం గుర్తుతో సర్పంచి బరిలో ఉన్నాడు.

**భిన్న రీతిలో ప్రజాసేవ**

ఒక సామాన్య వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి గా వేలిముద్ర జీలసత్యం గ్రామస్తులకు సుపరిచితుడే అయినప్పటికీ ఆయన చేసిన సేవలు పార్టీలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా, పదవీ కాంక్షతో సంబంధం లేకుండా ప్రజాసేవలో తనదైన పద్ధతులలో సేవలను చేస్తూ ప్రజల మనసు దోచుకున్నాడు. అయ్యవారిపల్లి గ్రామంలో పెన్షన్ మంజూరు కానీ పదిమంది వికలాంగులు, వృద్ధులకు గత మూడు సంవత్సరాలుగా ప్రతినెల తన సొంత డబ్బుతో 1000/- రూపాయల పెన్షన్ ఇస్తున్నాడు.

**గెలిచిన ఓడిన తగ్గేదేలే**

సర్పంచ్ ఎన్నికల బరిలో గెలిచినా ఓడిన గ్రామ అభివృద్ధి మరియు ప్రజా శ్రేయస్సులో వెనకడుగువేసేది లేదని, గ్రామంలో కళ్యాణ మండప నిర్మాణం మరియు ప్రతి ఇంటి ఆడబిడ్డ కళ్యాణంలో తులం నర వెండి, తో పాటు 50 కిలోల సన్న బియ్యం స్వతహాగా ఇస్తానని, పదవులకు అతీతంగా గ్రామ



సాక్షిగా ఓటర్లకు వాగ్దానం చేశాడు. ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలో ఇటువంటి లక్షణాలు కలిగిన నేతలు అరుదు.

**అభివృద్ధి కార్యక్రమాలు**

1 గ్రామ పంచాయితీని ఏర్పాటు
2. కల్యాణ మండపం ఏర్పాటు
3. వాటర్ ప్లాంట్ ఏర్పాటు
4. ప్రస్తుతం సొంతంగా ఇస్తున్న పెన్షన్లను ప్రభుత్వ పెన్షన్లు వచ్చేవరకు కొనసాగింపు
5. ప్రతి కళ్యాణం లో తులం నర వెండి తో పాటు, 50 కిలోల సన్న బియ్యం
6. మురికి కాలువల శుభ్రతతో, పాటు ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దుతా
7. రోడ్ల మరమ్మత్తులు,దీపాల పునరుద్ధరణ
8. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు
9. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతా

అంటూ తన ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లతో పంచుకున్నాడు. అతని ఆలోచన పట్ల ఆకర్షితులైన గ్రామస్తులు ఒక సామాన్యుడి గానే ఇంత సేవలు చేస్తే, సర్పంచిగా మరిన్ని సేవలను అందించి గ్రామ అభివృద్ధికి పాటు పడతాడని బలంగా నమ్ముతున్నారు.

## యువకుడు అనుమానాస్పద మృతి

రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)



రామారెడ్డి మండలం గిద్ద గ్రామానికి చెందిన రజనీకాంత్ (22) ఆదివారం రాత్రి 11:30 సమయంలో ఎల్లమ్మ గుడి వద్ద రోడ్ పై బైక్ నడుపుతూ ప్రమాదవశాత్తు కింద పడిపోవడం జరిగిందని తదుపరి ఇంటికి వెళ్లి యువకుడు పడుకోవడం జరిగిందని ఉదయం తండ్రి మహేందర్ కొడుకును లేపడంతో ఎలాంటి స్పందన లేకపోవడం వలన దగ్గర లో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ చూసి చనిపోవడం జరిగిందని తెలపడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు.

## రాజంపేటలో స్వతంత్ర అభ్యర్థి పాముల సంతోష్ కుమార్ ప్రచారం జోరుగా

**ఇంటింటి ప్రచారంతో ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యమని భరోసా**

రాజంపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాముల సంతోష్ కుమార్ ఎన్నికల ప్రచారం వేగవంతంగా కొనసాగుతోంది.గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసమే పోటీ చేస్తున్నానని పేర్కొంటూ ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం చేసే పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. సంతోష్ కుమార్ ప్రచారానికి గ్రామంలో అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తుండటంతో రాజంపేటలో ఎన్నికల వాతావరణం మరింత ఉత్కంఠగా మారింది.



## బరిలో నిలిచి బరితెగించి తలపడుతా

- **సొసైటీ అభివృద్ధిలోనే కాదు, గ్రామ అభివృద్ధిలో సైతం భాగమవుతా**
- **కుల,మతాలకతీతంగా, వర్గ భేదం లేకుండా గ్రామ సేవలో ముందుంటా**
- **గ్రామంలో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు**

భిక్కనూరు, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన బాలగోని రాజా గౌడ్ కత్తెర గుర్తుతో సర్పంచ్ బరిలో విజయం దిశగా దూసుకుపోతున్నాడు. తను అందించిన సేవలు గ్రామ సహకార సంఘంతో ఆగిపోకుండా,గ్రామ అభివృద్ధిలో కూడా తాను భాగమై తన రాజకీయ ప్రస్థానంతో ఒక మైలురాయిగా మిగిలిపోవాలన్న సదుద్దేశంతో కుల, మత,వర్గ భేదాలు లేకుండా అందరిని ఏకతాటిపై తీసుకొచ్చి గ్రామ ప్రగతికి విజయ బాటలు వేసే దిశగా వినూత్న రీతిలో ప్రజల మన్ననలు పొందుతూ, అభివృద్ధి కార్యక్రమాల మ్యానిఫెస్టోను వివరిస్తూ, గ్రామాన్ని సస్యశ్యామలం చేసే దిశగా గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపాడు.



# మీ ఆడబిడ్డ నై వస్తున్న సర్పంచ్ గా గెలిపించండి: అత్తెల్లి రాజేశ్వరి

- యువతకు ఉపాధి అవకాశాలు
- గ్రామ పంచాయతీలో అవినీతిరహిత పాలన
- ప్రతి ఇంటికి 10 లక్షల ప్రమాద బీమా
- అంగన్వాడి స్కూల్లకు పక్కా భవనాలు
- గ్రామంలో గ్రంథాలయ నిర్మాణం
- ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం

**భిక్కనూరు, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన అత్తిలి రాజేశ్వరి ఉంగరం గుర్తుతో సర్పంచ్ బరిలో సొంత మేనిఫెస్టోతో, గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో, ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తూ పోటీలో దీటుగా ముందుకు వెళ్తున్నారు.

**అభివృద్ధి కార్యక్రమాలు**

1 యువతకు ఉపాధి అవకాశాలు
2 ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ అందేలా చేయడం
3 ప్రతి వీధిలో సీసీ కెమెరాల ఏర్పాటు
4 ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం
5 వీధుల్లో వీధి దీపాల ఏర్పాటు
6 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, వంటగది నిర్మాణం, విద్యార్థుల కొరకై టేబుల్స్
7 గ్రంథాలయ నిర్మాణం
8 పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం నివారణకు చర్యలు
9 క్రీడాకారులకు ప్రత్యేకమైన సదుపాయాలు
10 ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామ సభ నిర్వహణ

వంటి కొత్త ఆలోచనలతో, గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా, ప్రత్యేకమైన ఆచరణలతో, గ్రామస్తులు మరియు వార్డు సభ్యుల సలహాలు సూచనలతో, గ్రామాభివృద్ధి కోసమే గ్రామ అభివృద్ధి కోసమే ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లకు ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ



ప్రచారం చేసింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు

# చేపూరి వీణ గెలుపుతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం.







**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్**

**బోధన్ డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)**

రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి అనుక్షణం పాటుపడే వారినే గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగల్పహాడ్ గ్రామంలో సోమవారం సర్పంచ్ అభ్యర్థి చేపూరి వీణ శ్రీనివాస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామం అభివృద్ధి పనులకు నోచుకోలేదని గ్రామాన్ని ఎవరు కూడా పట్టించుకున్న పాపన్న పోలేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి పనులే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గ్రామ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. అలాకాకుండా ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థి చేపూరి వీణ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తామని తెలిపారు. చేపూరి వీణ కు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. తనకు ఎన్నికల అధికారులు కత్తెర గుర్తు కేటాయించడం జరిగిందని కావున గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు అరుణ్ గౌడ్, స్వరాజ్ గౌడ్, సంతోష్ గౌడ్, కుంట శ్రీనివాస్, పొన్నల రాజేష్, నవీన్ గౌడ్, రంజిత్ గౌడ్, బుడ్డ రవి, జైరాం, లక్ష్మణ్, బుడ్డ పోశెట్టి, మహిళలు మన్నే శోభా, సుంకరి శోభా, బుడ్డ అనూష, కోమటి సురేఖ, కుమ్మరి మాధవి, గాండ్ల స్రవంతి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

## సర్పంచ్ అభ్యర్థి మహిపాల్

**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ సర్పంచ్ టీవీ రిమోట్ గుర్తు అభ్యర్థిగా ల్యాగల నామినేషన్ వేయడం జరిగింది. మైపాల్ మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు. గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చను మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటు టీవీ రిమోట్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.



# ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం గిద్ద గ్రామానికి చెందిన శగ మల్లయ్య(60) గ్రామ పరిధిలోని చెట్టుకు ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు.

# శ్రీలొంక రామలింగేశ్వర ఆలయ రాజగోపుర నిర్మాణానికి విరాళం

## నందిపేట్ కుటుంబం సేవాభావం



**నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలానికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవులతో, కొండల నడుమ అద్భుతంగా వెలసిన శ్రీలొంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా త్రితల రాజగోపుర నిర్మాణ పనులకు వేగం పెరిగింది. ఈ నిర్మాణానికి సహకారంగా నందిపేట్ గ్రామానికి చెందిన సాధుల లావణ్య%–%సతీష్ దంపతులు భక్తిశ్రద్ధలతో 10,101/- విరాళాన్ని సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు.వీరికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ..“రాజగోపుర నిర్మాణం మహా పుణ్యకార్యం%ొ% ఈ సేవ చేసిన కుటుంబానికి లొంక రామలింగేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలి” అని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో సాత్విక్ సన్నిత్వ లింబాద్రి స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## నర్సింగ్ పల్లి గ్రామ అభివృద్ధికి సహకరించండి

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం నర్సింగ్ పల్లి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెడ్డు సుగుణ ను ఆశీర్వదించి అభినందించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అనంతరం సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ భర్త రాజేశ్వర్ జిల్లా యువ నాయకుడు అమ్మాజీ నరేష్ తదితరులున్నారు

# అభివృద్ధి చేయకుంటే కాలర్ పట్టి అడగండి: పోలు మహేందర్

**– ఒక్కొక్క మెట్టు ఎక్కాలనే కసితో**
**– ప్రచారంలో దూసుకుపోతున్న స్టూల్ గుర్తు**

**భిక్కనూరు, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)**



బిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన పోలు మహేందర్ పదవ వార్డు మెంబర్గా స్టూలు గుర్తుతో ప్రచారంలో ముందంజలో ఉన్నాడు. వార్డులో ఉన్న ప్రతి సమస్య పైన ప్రత్యేక దృష్టి సారిస్తానని, ముఖ్యంగా నల్ల సౌకర్యం, మురికి కాలువలు, వీధి దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగం అవుతానని, గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం కాకుండా చూసుకుంటానని, ప్రజల పక్షాన ప్రతి సమస్యను నిలదీస్తానని, ఒక్కొక్క మెట్టు ఎక్కి గెలుపు జెండాను అందుకునే విధంగా ఆశీర్వదించాలని ప్రచారంలో భాగంగా ఓటర్లను కోరాడు.

# గ్రామ తలరాతను మార్చే అవకాశం ఇవ్వండి : గొల్ల అరుణ

- మార్పు మొదలైంది
- మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి పనులు
- ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- గ్రామంలో ఉంటూ అభివృద్ధి చేయాలన్న తపనతో
- అభివృద్ధి అంటే  కంచర్ల అనేలా చేస్తా

**భిక్కనూరు, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన గొల్ల అరుణ కత్తెర గుర్తుతో సర్పంచి బరిలో ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల ఆశీర్వాదంతో గ్రామానికి ఏదో చేయాలన్న తపనతో, తనదైన పంథాలో ఓటర్లను ఆకర్షించే అభివృద్ధి మ్యానిఫెస్టోతో ఇంటింటి ప్రచారంలో పాల్గొంది. రైతు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి విద్యుత్తు స్తంభాలు తొలగించేలా చర్యలు తీసుకుంటానని, గ్రామ ఆచార సంప్రదాయాలకు కట్టుబడి ఉండి, పూర్వకాల నుండి వస్తున్న ఆచార



సంప్రదాయాలను కొనసాగిస్తూ, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి గ్రామాన్ని ప్రగతి పథంలో నడపడానికి ఎన్ని సవాలనైనా ఎదుర్కొంటానని, గ్రామస్తులు మెచ్చుకునే విధంగా పని చేసి చూపిస్తా అని  హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామారెడ్డి లో పోలీస్ పహారా పకడ్బందీ

## ఎస్సై పి. రాజశేఖర్

**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలో స్థానిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రామారెడ్డి లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని ముఖ్యంగా రామారెడ్డి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాల్పడినట్లయితే తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా యువత ముఖ్యంగా రాత్రి సమయంలో  మద్యం పంపిణీ విషయంలో గాని లేదా రాత్రి వేళల అక్కడక్కడ అనవసరంగా తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకోవడం ఖచ్చితం. నగదు పంపిణి విషయంలో పట్టుబడిన యెడల వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా యువకుల భవిష్యత్తు ఆలోచించుకొని ఎన్నికల నేపథ్యంలో కాస్త జాగ్రత్త పడాలని లేదంటే వారికి జీవితాంతం ఇబ్బందులు ఎదురవుతాయని, పకడ్బందీగా నిఘా నేత్రాల సమక్షంలో పోలీస్ పహారా మండల కేంద్రంలోని




అన్ని గ్రామాలలో కచ్చితంగా నిగావేసి ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూస్తామని, యొక్క ఎన్నికలకు ప్రజలు యువకులు అందరూ సహకరించి ఎన్నికలను శాంతియుతంగా జరుపుకుందామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# తిమ్మాపూర్ గేటు వద్ద అక్రమ మద్యం మరియు కారు సీజ్

## ఎస్. ఐ ఆంజనేయులు

**గాంధారి డిసెంబర్ 08(ప్రజాజ్యోతి )**
గ్రామ పంచాయతీ ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా గాంధారి మండలంలోని తిమ్మాపూర్ గేటు వద్ద సోమవారం రాత్రి ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో గాంధారి నుండి బాన్స్ వాడ వైపు వెళ్తున్న %టూ16జుజీ%2775 నెంబర్ గల కారు ఆగకుండా వెళ్లిపోవడంతో, దాన్ని వెంటాడి అడ్డుకొని తనిఖీ చేసిన అధికారులు, కారులో 48 బీర్ సీసాలు మరియు 4 లీటర్ల మద్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.స్క్వాడ్ అధికారి ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, వాహనం నడిపిన నిందితుడు మరాఠీ బాలు పై కేసు నమోదు చేయడం జరిగిందని, కారు సీజ్ చేయడం జరిగిందని ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మద్యం బాన్స్ వాడ మండలం సంగోజిపేటకు తరలిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసింది.ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్. ఐ ఆంజనేయులు హెచ్చరించారు.



# పాత నేరస్తులను బైండోవర్  చేయాలని ఏసిపి రాజా వెంకటరెడ్డి ఆదేశాలు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 8**
డివిజన్ ఏసిపి ఎల్. రాజా వెంకట్ రెడ్డి ఇందల్వాయి పోలీస్ స్టేషన్ను పర్యవేక్షించడం జరిగింది. పిఎస్ సిబ్బందికి  తేదీ: 14-12-2025, రోజున జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు.ప్రతీ పోలింగ్ స్టేషన్ను సిబ్బంది స్వయంగా పరిశీలించి కనీస వసతులు కల్పించేవిధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్నారం గ్రామంలో గల %గ్రూనూ% పాఠశాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరిగేలా ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని  సూచించారు, పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో పటిష్ట బందోబస్తు అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై సందీప్ సిఐ వినోద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు



# ఆదరించండి అభివృద్ధి చేస్తా..

## ప్రజల కోసమై పని చేస్తా సర్పంచ్ అభ్యర్థి సుహాసిని నితిన్



**రెంజల్, డిసెంబర్ 08( ప్రజాజ్యోతి ) :**
సాటాపూర్ గ్రామ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తానని సర్పంచ్ అభ్యర్థి సుహాసిని నితిన్ అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలకు కావలసినటువంటి మౌలిక సదుపాయాలను సమకూరుస్తానని వివరించారు. గ్రామంలో గల అన్ని రకాల సమస్యలను ఎలాంటి  భేదాలు లేకుండా వాటి పరిష్కారానికి ముందుకు సాగుతానని గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ప్రజలకు విన్నవించారు ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి గ్రామ పెద్దలు నందకుమార్, గంగాధర్ గౌడ్, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరు

## కత్తెర గుర్తు దోకి లచ్చయ్య

**రామారెడ్డి డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలం కేంద్రం ఇసనపల్లి సర్పంచ్ అభ్యర్థి వాడి వేడిగా ప్రచారం లో ముమ్మరంగా ముందుకు సాగుతున్న దోకి లచ్చయ్య అభ్యర్థి  కత్తెర గుర్తు కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అన్ని వర్గాల ప్రజలు ప్రచారంలో పాల్గొని అభ్యర్థి తరపున ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా అభ్యర్థి యొక్క మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.



# మౌలిక సదుపాయాలతో గ్రామ అభివృద్ధే నా లక్ష్యం



**దోమకొండ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)**
ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి పున్న లక్ష్మణ్ ప్రజల్లోకి దూసుకు పోతున్నారు గ్రామంలో అన్ని వాడలు తిరుడుతూ ఎక్కడెక్కడ ఏం చేయాలో తెలుసుకొని వాటిని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ముఖ్యంగా గ్రామంలో కొన్ని చోట్ల మురుగు నీటి సమస్య తీవ్రంగా ఉంది అలాగే త్రాగు నీటి సరఫరా సరిగ్గా లేకపోవడం వంటి విషయాలు ప్రజలు ప్రస్తావించారు అదే విధంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను పునరుదరిస్తానని అన్నారు. గ్రామంలో ఎల్లపుడు అందుబాటులో ఉండి గ్రామ అభివృధి చేస్తానని హామీ ఇచ్చారు